AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithatelugudaily

శనివారం, ఫిబ్రవరి 28, 2026 | సంపుటి : 16 సంచిక : 93 | పేజీలు : 10, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం
కళ్యాణ మహోత్సవ ఆహ్వానము ( తెలంగాణలోనే అతిపెద్ద 4వ జాతర )
తేది : 01-03-2026 నుండి 05-03-2026 వరకు
అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
శివ సత్య కాంప్లెక్స్, యం.జి.రోడ్ - సూర్యాపేట. 9515101108, 9542753114



# పూర్తి రక్షణ ఇక లోటుండదు

**గౌరవప్రదంగా బతికేందుకు భరోసా**

**మెరుగైన ప్యాకేజీ అందించేలా చర్యలు**

**అన్నల పాలిటికల్ ఎంట్రీ**

**జనజీవ స్రవంతిలోకి 591 మంది మావోలు**

**మాజీ మావోయిస్టు అగ్ర నేతలతో రేవంత్ భేటీ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు అగ్రనేతలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి వారితో సుదీర్ఘంగా ముఖాముఖి చర్చించారు. హింస వల్ల ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం లభించదని, ప్రజల ఆకాంక్షలు కేవలం ప్రజాస్వామ్య మార్గంలోనే నెరవేరుతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారితో అన్నారు. దశాబ్దాల పాటు అడవుల్లో గడిపిన వారు తిరిగి ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకంతో వెనక్కి రావడం అభినందనీయమని పేర్కొంటూ, వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి రక్షణ, పునరావాస కల్పనలో ఎటువంటి లోటు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న పునరావాస విధానాలను పరిగణనలోకి తీసుకుని, సాదరణ జీవితం గడిపేందుకు ముందుకు వచ్చిన వారికి మరింత మెరుగైన ప్యాకేజీని అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మిగతా 2లో..



# ఆధారాల్లేవ్ అభియోగాలే

**లిక్కర్ కేసు కొట్టివేత**

**23 మందికి ఈ కేసు నుంచి విముక్తి**

**కేజ్రీవాల్, సిసోడియా కవితలపై క్లీన్ చిట్**

**హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితకు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం మిగతా 2లో..




# సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపం

**జీఐ ఆన్ వీల్స్ టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం**

**బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం**

**బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన**

**జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు**

**జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్, మంత్రి పొన్నం**

02



# ఏడు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు

**జూబ్లీహిల్స్ పై ఓవర్ పనులు**

**ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు**

**పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్**

02





# కన్నీరు మున్నీరైన కేజ్రీవాల్

**మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా**

**నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది**

**నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు**

**కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజీవ్రాల్ డియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా మిగతా 2లో..

# విద్యావేత్తలేరి!

**నివేదికతో ఒరిగేదేమి!!**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం మిగతా 2లో..

# నడిగడ్డ స్ఫూర్తి తెలంగాణ అంతటా

**పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం**

**అరాచక పాలన: మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్ మిగతా 2లో..



# ఇక వేగలేను విడాకులిప్పించండి

**రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం**

**భర్తతో మానసికంగా సంగీత ఐదేళ్లుగా దూరం**

**చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు**

**రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు**

**చెన్నై, ఫిబ్రవరి 27 అక్షిత ప్రతినిధి :** తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని మిగతా 2లో..



# ఆధ్యాత్మికత విస్తరణలో సౌందర రాజన్ కృషి

**చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మృతికి సంతాపం**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం మిగతా 2లో..

# కవిత..కడిగిన ముత్యం !

**సత్యమే వజయతే**

**నాడు చెప్పా నేడు రుజువు**

**కష్టకాలంలో అండగా నిలిచినోళ్లకు కృతజ్ఞతలు**

**ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు మిగతా 2లో..



# కేటాయించిన చోటే చెత్త వేయాలి

**దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి**

**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**

**అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటు**

**మున్సిపల్ శాఖ సమీక్షలో**

**సీఎం రేవంత్ సూచనలు**

02



## పూర్తి రక్షణ ఇక లోటుండదు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి , ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి విజయ్ కుమార్ , ఎస్.ఐ.బి (ఇంటెలిజెన్స్) ఐజిపి బి. సుమతి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల పునరావాస పురోగతిని ముఖ్యమంత్రికి వివరిస్తూ, గత రెండేళ్లలో ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 591 మంది మావోయిస్టులు జనజీవ స్రవంతిలో కలిసి సాధారణ పౌరులుగా జీవిస్తున్నారని డిజిపి బి.శివధర్ రెడ్డి తెలిపారు. పోలీసు శాఖ సమన్వయ కృషి, ప్రభుత్వం అమలు చేస్తున్న మెరుగైన పునరావాస విధానాల వల్ల అగ్రనేతల్లో సైతం మార్పు వచ్చిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మాజీ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు , పొలిట్ బ్యూరో సభ్యుడు తిపిరి తిరుపతి అలియాస్ దేవుజీ అలియాస్ రమేష్ అలియాస్ సంజీవ్ అలియాస్ చేతన్ అలియాస్ కుమ్మ దాదా (సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్), మాజీ సెంట్రల్ కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న అలియాస్ చంద్రన్న అలియాస్ సోమన్న, పోతుల పద్మావతి అలియాస్ కల్పన అలియాస్ మైనాబాయి అలియాస్ మైనక్క అలియాస్ సుజాతలతో పాటు మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బడే చొక్కారావు అలియాస్ దామోదర్ (తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి), నూనే నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రాహుల్ అలియాస్ సన్ను ఉన్నారు. సాయుధ పోరాటాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి వచ్చేందుకు అవకాశం కల్పించినందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీలో వారు చేసిన విజ్ఞప్తులకు సానుకూల పరిష్కారం చూపుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## నడిగడ్డ స్ఫూర్తి తెలంగాణ అంతటా

(మొదటిపేజీ తరువాయి)

ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్ కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆధారాల్లేవ్ అభియోగాలే

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారులపైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## కన్నీరు మున్నీరైన కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. డియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు.

## విద్యావేత్తలేరి!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచనకే దక్కుతుందని పేర్కొన్నారు. సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు.

# కేటాయించిన చోటే చెత్త వేయాలి



**దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి**

**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**

**అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటు**

**మున్సిపల్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీలైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు.టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపం

**జీఐ ఆన్ వీల్స్ టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం**

**బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం**

**బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన**

**జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు**

**జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్, మంత్రి పొన్నం**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు. సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియాల్ స్క్రో పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. భౌగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏడు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు

**జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు**

**ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు**

**పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ డియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లైఓవర్ ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లై ఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. కేబీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ దుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 దుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజరాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

## ఆధ్యాత్మికత విస్తరణలో సౌందర రాజన్ కృషి

(మొదటిపేజీ తరువాయి)

అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## కవిత..కడిగిన ముత్యం !

(మొదటిపేజీ తరువాయి)

క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ డియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

## ఇక వేగలేను విడాకులిప్పించండి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.

విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.

# కూల్చివేతలు తప్ప కాంగ్రెస్ సాధించిందేమి లేదు

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**కరీంనగర్, అక్షిత బ్యూరో :**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలందరికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు.నానా కష్టాలు పడి పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారని చెప్పారు. తక్షణమే పేదల ఇళ్ల కూల్చివేతను ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ భండారి వేణుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని,ఈ డివిజన్ లో వర్షం వస్తే ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా ఈ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ భండారి వేణుపై నమ్మకంతో భారీ మెజారిటీ గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం కేంద్రం నుండి పెద్ద ఎత్తు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చి తీసుకువస్తామన్నారు. రాజకీయాలకు తావివ్వకుండా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని, ఇతర పార్టీల నేతలు కూడా తమతో కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కలిసి కట్టుగా పనిచేస్తూ నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను ఆదర్శంగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు అభివృద్ధి మాత్రమే కోరుకుంటున్నారే తప్ప రాజకీయ విమర్శలను పట్టించుకోరని విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారని,మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో సభలో రేవంత్ రెడ్డే ప్రకటించారని, ఇట్లాంటి హామీలు ఇచ్చి మాట తప్పారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నోటి నుండి

ఏ మాట వచ్చినా శాసనం కావాలి, కానీ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు కేసీఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకుంటున్నారన్నారు. హామీలు గుప్పించి, నమ్మించి ఓట్లేయించుకుని హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని చేస్తున్నారన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి, రూ.9 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతూ వార్తలు రాయించుకున్నార తప్ప ఇప్పటి వరకు రైతు బంధు ఊసే లేదన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఒక దఫా ఎగ్గొట్టారని , ఎన్నికలొస్తే ఏదో ఒక హామీని తూతూ మంత్రంగా అమలు చేసినట్లు నటించి వార్తలు రాయించుకోవడం, ఎన్నికలైపోగానే వాటిని మర్చిపోవడం వాళ్లకు అలవాటైందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే టైంలో మళ్లీ ఏదో ఒక డ్రామాకు తెరతీస్తారని, రాష్ట్ర ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోయినా, డీఏలు, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోయినా ఓట్లేశారనే అహంకారం కాంగ్రెస్ నేతల్లో పెరిగిపోయిందన్నారు. ఏ హామీని అమలు చేయకపోయినా ఓట్లేస్తున్నారని, అందుకే ఈసారి ప్రజలంతా కాంగ్రెస్ కు కర్రు కాల్చివాత పెట్టాలన్నారు. రైతు భరోసా గురించి కేబినెట్ లో ఎందుకు చర్చించలేదో, ఆ పైసలు రైతుల ఖాతాల్లో వేసే ఆలోచన సీఎంకు ఉందో లేదో స్పష్టం చేయాలన్నారు. రైతు భరోసా మూడు వాయిదాలు కలిపితే రూ.27 వేల కోట్లు, కానీ ఒక రైతు భరోసా వాయిదాను చెల్లించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తెలివైన వాళ్లని,తక్షణమే రైతు భరోసాను చెల్లించాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. తక్షణమే రైతు భరోసా చెల్లించకపోతే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతలు తప్ప సాధించింది ఏముంది? నానా కష్టాలుపడి పేదలు ఇండ్లు నిర్మించుకుంటే, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకని ఆయన ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూల్చడానికి వారికి మనసెలా వచ్చిందని, పేదలు ఇండ్లు కట్టుకోవడం తప్పా అని ఆయన ప్రశ్నించారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మిస్తూ మోదీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టడానికి ముందుకు వస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారన్నారు.తాము వాస్తవాలు మాట్లాడితే కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేయడం సీఎం, మంత్రులకు అలవాటైందని, కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలన్నీ ఆధారాలతో సహా ప్రజల ముందుంచామని తెలిపారు. మరి 6 గ్యారంటీల పేరుతో హామీలిచ్చారని ఇచ్చిన హామీలు కేంద్రానికి చెప్పి మేనిఫెస్టోలో పెట్టార అని ఆయన ప్రశ్నించారు. హామీలు ఇచ్చింది వారేనని అమలు చేయాల్సింది కూడా వారేనని డిమాండ్ చేశారు.ఇండ్ల కూల్చివేతపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, మున్సిపల్ ఎన్నికల్లోనూ కలిసే పోటీ చేశాయి. కలిసే పదవులు పంచుకున్నాయి. ఇప్పుడు ఒకరికి ఒకరు పడనట్లు డ్రామాలాడుతున్నారు. మరి వాళ్లిద్దరికి ఎక్కడ చెడిందో వాళ్లే చెప్పాలన్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు గత ఎన్నికల్లో మాట్లాడారు. తాము కూడా అదే చెప్పామని, ఈ అంశంపై విచారణ జరిపే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే మేం విచారణ చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఆ మేరకు లేఖ రాయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఇబ్రహీంపట్నంలో ప్రజాతీర్పును అధికార బలం వెక్కిరిస్తుంది

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొర్ర రమేష్



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజా తీర్పును అధికార పార్టీ వెక్కిరిస్తుందని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు బొర్ర రమేష్ అన్నారు. శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజా తీర్పును అధికార పార్టీ వెక్కిరిస్తుందని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 మంది కౌన్సిలర్ల మద్దతుతో బిఆర్ఎస్ స్పష్టమైన మెజార్టీ సాధించిన, 8 స్థానాలు కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ ను కరోనాల పట్టిపీడిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవడం పారదర్శక మైన పాలన కోసం అని, కానీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, ప్రజా తీర్పు కంటే అధికార బలం, ఓటరు నాడీ కంటే రాజకీయ ఎత్తుగడలే పై చేయి సాధిస్తున్నట్లు కనబడుతుందని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాగానే ఇబ్రహీంపట్నం ఓటర్లు ఎటువైపు ఉన్నారు అనేది స్పష్టమైందని అన్నారు.24 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో 13 స్థానాలు బి ఆర్ ఎస్ గెలుచుకొని స్పష్టమైన మెజార్టీ సాధించిందని, 8 స్థానాలకే పరిమితమైన అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డదారులో కుర్చీని కైవసం చేసుకోవాలని అనుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, అధికార కాంగ్రెస్ పార్టి ఓటమిని హుందాగా అంగీకరించి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సింది పోయి, బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్లను ప్రలోభాలకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ రాజకీయం ఎంతటి దిగజారుడి స్థితికి చేరుతుందో ప్రజలకు అర్థమవుతుందని ఆయన అన్నారు." గెలిచినోళ్ళు భయంతో క్యాంపుల్లో... ఓడినోళ్లు ధీమాతో కుర్చీ వేటలో" అన్న చందంగా తయారైంది పరిస్థితి.

**ఇబ్రహీం పట్నం ప్రజల ఓటుకు విలువ లేదా**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ప్రజలు ప్రజాస్వామ్యంలో తమకు నచ్చిన ప్రజాప్రతిని ఓటు ద్వారా గెలిపించుకొని పాలకవర్గానికి పంపితే, అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం అడ్డదారుల్లో చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని చూస్తుందని , మా ఓటుకు విలువ లేదా అని ఇబ్రహీంపట్నం ప్రజలు అభిప్రాయ పడుతున్నారని ఆయన అన్నారు .

# షాద్ నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దండి

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ తదితర కౌన్సిలర్లను సూచన

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరుల సన్మానం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పాలకవర్గాలు చిత్తశుద్ధితో పనిచేసి షాద్ నగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ లతో పాటు కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆశీర్వదించారు. ఈరోజు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఎమ్మెల్యే శంకర్ అయ్యాడని తాను ఎంపీ అయ్యానని తనలాంటి వారు ఎందరో కాంగ్రెస్ సైనికులు ప్రజాసేవలో తరిస్తున్నారని డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్లురవి సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరిచి విజయం చేకూర్చాలని దీనిని వమ్ము చేయకుండా ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లతోపాటు కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, రాజు నాయక్, దిలీప్, ముబారక్ అలీ ఖాన్,తదితరులను శాలువాలతో ఎంపీ మల్లు రవి సన్మానించారు. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందజేసినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఎంపీ మల్లు రవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, జంగ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో అరైవ్-అలైవ్ కార్యక్రమం విస్తృత వాహన తనిఖీలు

## ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపం

## వాహనదారులకు చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరి

## పత్రాలు లేకుండా రోడ్డు మీదకు వస్తే చట్టపరమైన కఠిన చర్యలు

## మద్యం సేవించి వాహనం నడిపితే రాజీలేదు కఠిన చర్యలు తప్పవు

## హెల్మెట్ ప్రాణ రక్షక కవచం జరిమానా భయంతో కాదు భద్రత కోసం ధరించాలి

## చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యం

## అతివేగం రాంగ్ రూట్ ప్రయాణం ప్రాణాంతక ప్రమాదాలకు కారణం

## నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. చిరంజీవి




**నాగారం అక్షిత న్యూస్ :**

అరై వ్ – అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సూర్యాపేట – జనగామ ప్రధాన రహదారిపై స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎస్సై ఎస్. చిరంజీవి మాట్లాడుతూ రోడ్డుమీద ఒక్క క్షణం నిర్లక్ష్యం చేసిన అది జీవితాంతం పశ్చాత్తాపంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు మనకు ఇబ్బందిగా అనిపించవచ్చు కానీ మన ప్రాణాలను కాపాడడానికే రూపొందించబడ్డాయని అన్నారు. ప్రతి వాహనదారుడు చట్టాన్ని గౌరవించాలి, చట్టం ముందు అందరూ సమానమే అని స్పష్టం చేశారు. ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని, ఇన్సూరెన్స్ పత్రాలు, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం ఉండాలని తెలిపారు. ఇది కేవలం పత్రాలు మాత్రమే కాదు, ప్రమాదం జరిగినప్పుడు మీ కుటుంబానికి రక్షణగా నిలిచే భరోసా పత్రాలు అని అన్నారు. పత్రాలు లేకుండా రోడ్డు మీదకు రావడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వాహనాలపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం అంటే మీ ప్రాణమే కాకుండా, నిరపరాదుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడమే అని అన్నారు. అలాంటి చర్యలకు రాజీ ఉండదని, చట్టపరమైన ఘటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం మీ కుటుంబానికి ఇచ్చే భద్రత హామీ అని, అది కేవలం జరిమానా తప్పించుకోవడానికి కాదు, ప్రాణాలను రక్షించడానికి అని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని తెలిపారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యం అని, చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణం వంటి ఉల్లంఘనాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది నిమిషాల కోసం వేగం పెంచి జీవితాన్ని ప్రమాదంలో పెట్టుకోవద్దని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణం చేయడం ఇతరులకు ఇబ్బంది కలిగించడం మాత్రమే కాదు, ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతుందని అన్నారు. రోడ్డు భద్రత ఒక సంస్కృతి కావాలి, ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించి, బాధ్యతతో వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని, మనం సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మన కుటుంబానికి ఇచ్చే గొప్ప బహుమతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య ఆశీర్వాదంతో ప్రతి అడుగు ముందుకు

## ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

## పోమాల్ పల్లి శివాలయంలో ధ్వజ స్థంభ,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**

శివుని ఆశీర్వాదాలతో ప్రజల ప్రతి అడుగు విజయవంతం కావాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి కోరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో శివాలయంలో విగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావ్, సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కేశంపేట మండలం ముదిరాజ్ సంఘమ్ అధ్యక్షులుశ్రీశైలం ముదిరాజ్,గుడి చైర్మన్ సత్యనారాయణ,నాయకులు దస్తగిరి, అమరేందర్, ప్రేమ్,జగన్ మోహన్ రెడ్డి, మల్లేష్, జంగయ్య, వరలక్ష్మి రోషయ్య, అనిత కృష్ణయ్య, రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**

రాయపోల్ మండలంలోని అనాజిపూర్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశంపై దృష్టి సాధించారు. ఒక్కరోజు పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరిం చడంతో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జిల్లా విద్యాధికారిగా సిహెచ్ అభినయ్ మండల విద్యాధికారిగా ఎం. పార్థు, ప్రధానోపాధ్యాయులుగా రిత్విక్, బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి నర్సింలు ఉపాధ్యాయులు యు. ఉపేందర్ గౌడ్,సిహెచ్ రమాదేవి, టీ.రజిత, విద్యా వాలంటీర్ స్రవంతి,మవీన, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు కృషి

## మారుతినగర్, హౌజింగ్ బోర్డు కాలనీల్లో పర్యటించిన మేయర్ కోలగాని శ్రీనివాస్





**కరీంనగర్, అక్షిత బ్యూరో :**

నగరంలోని అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా మార్చి పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులు, కార్మికులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణలో భాగంగా శుక్రవారం 7వ, 36 వ డివిజన్ లలో మేయర్ పర్యటించారు. మొదటగా 36 వ డివిజన్ లో కార్పోరేటర్ తోట అనిల్ తో కలిసి మారుతినగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డును తనిఖీ చేశారు. పారిశుధ్య అధికారులు, కార్మికులు పారిశుధ్య పనులు చేపడుతున్న తీరు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై కార్మికులకు పలు సూచనలు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కార్మికులకు సూచించారు. అనంతరం 7 వ డివిజన్ హౌజింగ్ బోర్డులో కార్పోరేటర్ ఆకుల నందిని ఉదయ్ తో కలిసి పాదయాత్ర ద్వారా వీధుల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పలు కాలనీల్లో పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌజింగ్ బోర్డులో స్థానికంగా రెండు పార్కులను సందర్శించారు. పార్కులో వాకర్ల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వాకర్లు మేయర్ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర పారిశుద్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు కార్మికులు, అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్మికులు, సిబ్బంది ప్రతి రోజు విధులకు తప్పక హాజరై పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు స్పందించి వెను వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు అవసరాలను బట్టి కావల్సిన పనిముట్లు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారిగా స్వచ్ఛ్ ఆటో వాహానాలు ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు వేరుగా సేకరించేలా జవానులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పారిశుధ్య పనులు కొనసాగే సమయంలో జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ససూపర్ వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. స్వచ్ఛ్ ఆటోలు, ట్రాక్టర్ వాహనాల ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు డీఆర్ సీసీలు, డంపు యార్డుకు తరలించాలన్నారు. సెగ్రిగేషన్ ప్రక్రియ ను తప్పక పాటించి డంపు యార్డుకు వెల్లే చెత్తను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటోలో తడి, పొడి చెత్తకు సంబంధించి పార్టేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడ జీవిపి, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త కనబడకుండ చూడాలని, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త పడకుండ జవానులు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్లలో కార్మికులను సర్దుబాటు చేస్తూ పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్లలో పార్కులను కూడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పార్కులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలన్నారు. వాకర్లు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కుల నిర్వహణ చేపట్టాలన్నారు. డివిజన్ లలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఓపెన్ డ్రైనేజీలు ఉన్న చోట చెత్త, సిల్టును తొలగించి మురుగు నీరు నిలువకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రెండు లేక మూడు డ్రైనేజీలు ఓకే చోట కలిసే జంక్షన్ వద్ద, కల్వర్టుల వద్ద చెత్త పేరుకు పోకుండ చూడాలని, చెత్త, సిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డివిజన్ లలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, ఆదిశగా పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కార్మికులు పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు కూడ తమ ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ వహించాలని పనులు చేసే సమయంలో నగరపాలక సంస్థ ద్వారా అందించిన ఆప్రాన్ లు, చేతులకు గ్లౌజులు, బూట్లు తప్పక ధరించాలన్నారు. తెల్లవారు జామున రోడ్లను శుభ్రపరిచే సమయం కారర్మికులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పారిశుధ్య పనులపై సూపర్ వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, జవానులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించేలా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, జవానులు, మాజీ కార్పోరేటర్ ఆకుల పద్మప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

## పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలి

## చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణ పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు.శుక్రవారం కోదాడ మునిసిపల్ పరిధి లోని ఆరో వార్డు గోపిరెడ్డి నగర్ లో కౌన్సిలర్ తుమ్మల నాగేంద్రమ్మ తో కలిసి దోమల మందు పిచికారీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్యం లో కోదాడ పట్టణాన్ని జిల్లా లో అగ్ర స్థానం లో నిలుపుతాం అన్నారు.పరిసరాల శుభ్రత తోనే ఆరోగ్యం కలుగుతుందన్నారు. వార్డు వార్డు కు దోమల నివారణ మందు పిచికారి చేపట్టినట్లు తెలిపారు.మునిసిపల్ సిబ్బంది పారి శుద్ధ్య కార్య క్రమాలపై నిర్లక్ష్యం వహించ వద్దన్నారు.కౌన్సిలర్ ల సూచనల మేరకు వార్డు ల్లో అందుబాటులో ఉండి ప్రజలకు సత్వర సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రావిళ్ళ కృష్ణారావు, దేవ మణి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

అంతా ఉత్తుతిదే. ఆధారాల్లేవ్. అభియోగాలు సరే ఆధారాలేవి. కడిగిన ముత్యంలా బయట పడ్డారు.లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

# అంతా ఉత్తుతిదే ? ఆధారాల్లేవ్ !



అంతా ఉత్తుతిదే. ఆధారాల్లేవ్. అభియోగాలు సరే ఆధారాలేవి. కడిగిన ముత్యంలా బయట పడ్డారు.లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా రా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలల పాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషులని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోదీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది. ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా నిందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.

ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసులోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

# కడిగిన ముత్యం కవితక్క...!

కవిత సహా ఆమె అభిమా నులు, అనుచరులకు శుభవార్త. మద్యం కుంభకోణం కేసులో కోర్టు ఆమెను నిర్దోషిగా ప్రకటించింది. ఇదే కేసులో ఆప్ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, కవిత సహా మిగతా వారందరినీ కూడా నిర్దోషులుగా పేర్కొన్నది. నిజంగానే ఇది శుభవార్త. సిబీఐ ఈ కేసు ఎందుకు పెట్టిందో? ఏ విధంగా విచారించిందో? చివరికి కోర్టు తీర్పు ఏ విధంగా మారిందో? చూస్తున్నాం. ఈ కేసు కారణంగా కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. సిసోడియా ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇద్దరు నేతలతో పాటు కవిత కూడా కొంత కాలం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఒక తప్పుడు కేసు ముగ్గురు రాజకీయ నేతల జీవితాలపై చెరగని ముద్ర వేసింది. పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చింది. రాజకీయ భవిష్యత్తు కొంతకాలం పాటు చీకటిగా మారింది. తాజా తీర్పు వారికి ఉపశమనం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో (కల్వకుంట్ల) కవిత అభిమానులు, అనుచరులు పండుగ చేసుకునే రోజు. దాదాపు ఐదున్నర నెలల పాటు ఈ కేసులో కవిత జైలు జీవితం గడిపారు. బెయిల్ పై బయటకు వచ్చిన కవిత తాను ఈ కేసులో కడిగిన ముత్యంలో బయటకు వస్తానని అనేక సందర్భాల్లో వెల్లడించింది. ఇది అక్షరాల నిజమైంది. కడిగిన ముత్యం లాగానే కవితక్క కేసు నుంచి బయటపడింది. సొంత పార్టీ స్థాపన వైపు అడుగులు వేస్తున్న కవితక్కకు ఇది మరింత శుభ పరిణామం. భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) నుంచి బయటకు వచ్చిన కవిత ఆ పార్టీ తరఫున ఎన్నికైన శాసన మండలి సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు.

కవిత కొద్ది రోజుల్లోనే తన కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నారు. ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పార్టీ పేరుపై అనేక ఊహాగానాలు వినవస్తున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల పాటు తెలంగాణ జాగృతి పేరిట ఆమె తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తన వంతు తోడ్పాటు అందించారు. తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) ప్రారంభించిన తెలంగాణ/ భారత రాష్ట్ర సమితి(టీ/ బీఆర్ఎస్)కు అనుబంధంగానే జాగృతి ఉద్యమాలు సాగాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తదుపరి ఒకసారి లోక్ సభ సభ్యురాలిగా, ఒకసారి స్థానిక సంస్థల శాసన మండలి సభ్యురాలిగా నిజామాబాద్ నుంచి ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ పార్టీ అంతర్గత కలహాలతో కవిత అ పార్టీ నుంచి బయటకు వచ్చారు. శాసన మండలి సభ్యురాలి పదవికి కూడా రాజీనామా చేశారు. ఆ పార్టీతో కవితకు ఎటువంటి సంబంధాలు లేవు. సొంత పార్టీ ఏర్పాటు దిశగా ముందుకు సాగుతున్నారు. జాగృతి తరఫున ఉద్యమాలు నడిపినందున ఆమె ప్రారంభించబోయే పార్టీ పేరులోనూ జాగృతి పదం ఉండవచ్చని భావిస్తున్నారు.

మద్యం కుంభకోణం కేసులో తాను జైలు జీవితం అనుభవించినప్పుడు పార్టీ నుండి తనకు కావలసినంత మద్దతు లభించలేదని కవిత అనేక సందర్భాల్లో ఆవేదన వ్యక్తం చేశారు. అది ఒక కారణంగానే ఆమె బీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. నాటి నుంచి ఆ పార్టీ నేతలపై తరచూ ఆరోపణలు, విమర్శలు చేస్తూనే ఉన్నారు. కవిత చేస్తున్న విమర్శలు ఆ పార్టీలోని కొందరు అగ్ర నేతలను ఇరకాటంలో పడేస్తున్నాయి. అయినప్పటికీ వారు కవిత ఆరోపణలను, విమర్శలను నేరుగా ఖండించలేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై అవినీతి ఆరోపణలు చేశారు. అనేక భూ కుంభకోణాలకు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) కారణమయ్యారని కవిత ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చారు. మరికొన్ని అంశాలపై కూడా పలువురు బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు ఎదుర్కొన్న నేతలు ఎవరూ కూడా వాటిని ఖండించడం లేదు. మౌనం అంగీకారం అనేలా వారి వ్యవహారం ఉన్నది. ఈ పరిస్థితుల్లోనే మద్యం కేసు నుంచి కవితక్కకు క్లీన్ చిట్ లభించడం ఆమెకు, ఆమె ప్రారంభించబోయే పార్టీకి శుభ పరిణామమనే చెప్పాలి.

### మరింత ఉత్సాహంతో...

మద్యం కేసులో విముక్తి లభించడంతో కొత్త పార్టీ స్థాపన విషయంలో కవిత మరింత ఉత్సాహంతో ముందుకు సాగనున్నారు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో తన అనుచరులను వాళ్ళ చోట్ల పోటీలో నిలిపారు. ఒక మునిసిపాలిటీని దక్కించుకోవడంతో పాటు కొన్ని చోట్ల విజయాలు సాధించారు. ఇంకా పార్టీని స్థాపించాలన్నందున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై వారు పోటీ చేశారు. ఈ ఫలితాలు కొంత ఆశాజనకంగానే లభించాయి. ఇటువంటి పరిస్థితుల్లో కవిత స్థాపించబోయే పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఆదరణ లభిస్తుందనే అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. మరో ప్రధాన పక్షముగా కవిత పార్టీ నిలవనున్నదా? అన్న చర్చ సాగుతున్నది. కవిత పార్టీని ఆదరించేలా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉన్నది... అని కూడా కొందరి వాదన. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొందరు కవిత పార్టీలో చేరవచ్చు. అదేవిధంగా మూడు ప్రధాన పార్టీల పట్ల అనాసక్తితో ఉన్న వారు సైతం కవిత పార్టీ పట్ల ఆకర్షితులు కావచ్చు. అయితే, ఈ మూడు ప్రధాన రాజకీయ పార్టీలను తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ. కేంద్రంలో అధికారంలో ఉండి రాష్ట్రంలో అధికారాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తున్న పార్టీ బీజేపి. పదేళ్ల అధికారానికి దూరమై ప్రతిపక్ష పాత్రకు పరిమితమైన పార్టీ బీఆర్ఎస్. అయినప్పటికీ ఈ మూడు పార్టీలలో ఉన్న అసంతృప్తులు కొందరు కవిత పార్టీ వైపు వెళ్లే అవకాశాలు లేకపోలేదు.

తన తండ్రి కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్ కు దూరమై, ఆ పార్టీ ద్వారా లభించిన శాసన మండలి సభ్యత్వ పదవికి సైతం రాజీనామా చేసి, కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్న కవితక్కకు ఇది ఒక సవాల్.





అయినప్పటికీ... రాష్ట్రంలో ఉన్న రాజకీయ శూన్యత ఆమెకు అండగా నిలుస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. ఏం జరుగుతుందో? రానున్న కాలంలో చూద్దాం!

బాశెట్టి శ్రావణ్ కుమార్,
సీనియర్ జర్నలిస్ట్.
7207201154

## పసిపాప మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో కుమ్మెర జాతరలో మరణించిన పసిపాప కుటుంబానికి అండగా నిరసన కార్యక్రమం చేపట్టారు. పసిపాప మృతికి కారణమైన 8 మంది నిందితులను కఠినంగా శిక్షించాల్సి ఉండగా అందులో కేవలం నలుగురిని మాత్రమే అరెస్టు చేయగా మిగతా నలుగురు పరారీలో ఉన్నారని వారిని పట్టుకోవడంలో ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం విఫలమైందని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటే నిందితులకు కఠినమైన శిక్షలు పడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని మరియు నిందితులపై మర్డర్ కేస్ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. నిందితులకు శిక్ష పడేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రావు వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు బోరెల్లి సంగమయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్టపాక రాము, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మంద నరసింహ, మేకల రాముడు, కలమంద శేఖర్, బీఎస్పీ జిల్లా కోశాధికారి బి. దాస్, దళిత దండు నాయకులు మల్లెల వెంకటస్వామి, కోళ్ల బాలస్వామి, చాకలి రవి, గౌడ సంఘం నాయకులు కృష్ణయ్య గౌడ్, చందన్ గౌడు, సుదర్శన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, బంకల మూర్తి, కేశపాక మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు శీలం కురుమయ్య, శీలం వెంకటేష్, పసుపుల కురుమయ్య, పగిడాల బాలకృష్ణ, బీసీ నాయకులు చంద్రయ్య, ఆది వసంత కుమార్, సురేష్, జిలకర కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల ప్రగతిలో సర్పంచులదే కీలక పాత్ర

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**సర్పంచుల శిక్షణ కేంద్రంలో పాల్గొని తన అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గం లోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వనరుల సమర్థ వినియోగం,పారిశుద్ధ్యం మరియు మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మన కుటుంబ భద్రత

**జీవితాన్ని కాపాడే జాగ్రత్తలు పాటించండి**

**ఎస్పీ డి.జానకి సూచనలు**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ :**



అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏం.వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.జానకి, జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే ప్రమాదాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల చిత్రాలను ప్రదర్శించి, వాటిలో జరిగిన తప్పిదాలు మరియు నిర్లక్ష్యాలను విశ్లేషిస్తూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని ఎస్పీ స్పష్టం చేశారు. ఒక రోడ్డు ప్రమాదం జరిగితే కేవలం ప్రమాదానికి కారణమైన వ్యక్తి మాత్రమే కాదు, బాధితుడి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. యువతలో ఈ వయసులో బైక్‌లు, కార్లు నడపడం థ్రిల్‌గా అనిపించినప్పటికీ సరైన అవగాహన లేకుండా, భద్రతా చర్యలు తీసుకోకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. మన ప్రాణాలే కాకుండా ఎదుటివారి ప్రాణాలు కూడా విలువైనవని, ఒక చిన్న నిర్లక్ష్యం రెండు కుటుంబాలను శాశ్వత దుఃఖంలో ముంచవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.పద్మావతి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, ఇతర పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తిని రగిలించేలా కొత్త జెర్సీ..!




## చారిత్రక వారసత్వాన్ని మేళవించి..

**లక్నో:** ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ కొత్త జెర్సీని విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ వారసత్వ సంపద, చారిత్రక కట్టడాలను ప్రతిబింబించేలా లోగోను రూపొందించింది యాజమాన్యం.. శుక్రవారం సరికొత్త జెర్సీని ఆవిష్కరించింది. ఎరుపు రంగుపై నీలం రంగు నిలువు గీతలు.. గరుడ, కిరీటం, ఏనుగు బొమ్మల లోగోతో ఆకట్టుకునేలా ఉన్న జెర్సీ వీడియోను ఫ్రాంచైజీ తమ ఎక్స్ పోస్ట్‌లో పెట్టింది. కెప్టెన్ రిషభ్ పంత్, ఎడెన్ మర్క్‌రమ్, పేసర్ మహమ్మద్ షమీలు కొత్త జెర్సీని ధరించి మురిసిపోయారు.

ఐపీఎల్ ట్రోఫీ వేటక సిద్ధమవుతున్న లక్నో సూపర్ జెయింట్స్ 19వ సీజన్ నుంచి కొత్త జెర్సీతో మైదానంలోకి దిగనుంది. ఉత్తరప్రదేశ్ లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా జెర్సీని రూపొందించారు. వారణాసిలో గంగానది ఒడ్డున పట్టే మహా హారతి నుంచి వెలువడే దట్టంగా వెలువడే ధూపం.. చారిత్రక కట్టడం తాజ్ మహల్ తేజస్సు.. ఆగ్రాకోట వెలుగులు.. గంగా జలాల పరవళ్లు.. ఈ నాలుగు కలగలిసినట్టుగా జెర్సీ రంగు, డిజైన్ తయారు చేశారు. ఇక లోగోపై గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

### విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా

ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా కొత్త లోగో రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశానికి ప్రతీక.

# ప్రతీక, హర్మన్‌ప్రీత్ పోరాటం సరిపోలే.. వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా..!

## వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా..!



**సిడ్నీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టుకు భారీ షాక్. పొట్టి సిరీస్‌ను పట్టేసిన టీమిండియా వన్డే సిరీస్‌ను చేజార్చుకుంది. తొలి వన్డేలో కంగుతిన్న అమ్మాయిలు.. నిర్ణయాత్మక మ్యాచ్‌లో సర్వశక్తులు ఒడ్డలేకపోయారు. ఓపెనర్ ప్రతీకా రావల్(52), హర్మన్‌ప్రీత్ కౌర్(54)లు కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడినా.. 252 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేధించింది. జార్జియా వోల్(101) సెంచరీతో, ఫొబె లిచ్‌ఫీల్డ్(80) హాఫ్ సెంచరీతో విజృంభించగా.. మరో మ్యాచ్ ఉండగానే ఆతిథ్య జట్టు సిరీస్‌ను గెలుపొందింది.

విశ్వవిజేతగా తొలి విదేశీ పర్యటనలోనే భారత జట్టు వన్డే సిరీస్ చేజార్చుకుంది. నిరుడు వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. ఈసారి మాత్రం తలొగ్గింది. వరుసగా రెండు మ్యాచుల్లో ఓటమితో సిరీస్‌ను కోల్పోయింది.

నిర్ణయాత్మక రెండో వన్డేలో 251 రన్స్‌కే పరిమితమైన హర్మన్‌ప్రీత్ సేన ప్రత్యర్థిని కట్టడి చేయలేకపోయింది. ఆరంభంలోనే అలీసా హీలీ(6)ని కష్వీ గౌతమ్(2-47) బౌల్డ్ చేసి బ్రేకిచ్చినా.. ఫొబె లిచ్‌ఫీల్డ్(80), జార్జియా వోల్(101)లు క్రీజునంటుకొని భారత బౌలర్లను విసిగించారు. దూకుడుగా ఆడిన వీరిద్దరూ అర్ధ శతకాలతో లక్ష్యాన్ని కరిగించారు. లిచ్‌ఫీల్డ్ ఔటైనా.. జోరు తగ్గించని వోల్ సెంచరీతో విరుచుకుపడింది. కష్వీ గౌతమ్ ఓవర్లో వోల్ వెనుదిరిగినా.. బేత్ మూనీ(31).. అష్లీ గార్డ్‌నర్(19 నాటౌట్)లు లాంఛనం పూర్తి చేశారు. నామమాత్రమైన మూడో వన్డే మార్చి1 న హోబర్ట్‌లో జరుగనుంది.

శుభారంభం లభించినా సిరీస్ సమం చేయాల్సిన మ్యాచ్‌లో శుభారంభం లభించినా భారీ స్కోర్ చేయలేకపోయింది భారత్. ఓపెనర్లు స్మృతి మంధాన(31), ప్రతీకా రావల్(52)లు హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో ఆస్ట్రేలియా బౌలర్లను ఒత్తిడిలో పడేశారు. ధాటిగా ఆడుతున్న మంధానను అష్లీ గార్డ్‌నర్ బౌల్డ్ చేయడంతో.. 78 వద్ద తొలి వికెట్ పడింది. జెమీమా రోడ్రిగ్స్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగడంతో.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(54) సమయోచితంగా ఆడింది.

# తండ్రికి కన్నీటి వీడ్కోలు..

## పాడె మోసిన రింకూ సింగ్..



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ మధ్యలోనే చేదు వార్తను విన్న భారత క్రికెటర్ రింకూ సింగ్ తన తండ్రికి కన్నీటి వీడ్కోలు పలికాడు. క్యాన్సర్‌తో పోరాడి కన్నుమూసిన తండ్రి ఖంచంద్ సింగ్ అంత్యక్రియల్లో రింకూ పాల్గొన్నాడు. తనను క్రికెటర్‌గా చూసేందుకు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చిన నాన్నను ఇంకొన్నాళ్లు బతికించుకోలేక పోయాననే బాధతో అతడు కుమిలిపోయాడు. పాడె మోస్తూ తండ్రి తమకోసం పడిన బాధల్ని.. గుర్తు చేసుకున్న భారత స్టార్ మౌనంగా రోదించాడు.

పొట్టి ప్రపంచకప్ సమయంలో భారత ఆటగాడు రింకూ సింగ్ ఇంట్లో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా కాలేయం క్యాన్సర్‌తో బాధ పడుతున్న అతడి తండ్రి ఖంచంద్ సింగ్ మరణించాడు. సూపర్ 8లో జింబాబ్వేతో కీలకమైన మ్యాచ్‌కు ముందే ఆయన ఆరోగ్యం విషమించింది. గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ ఆస్పత్రిలో ఆయనను చేర్పించారనే విషయం తెలిసిన రింకూ.. అత్యవసరంగా జట్టును వీడాడు. ఆరోగ్యం కాస్త మెరుగ్గా అనిపించిండంతో అతడు గురువారం మళ్లీ స్క్వాడ్‌తో కలిశాడు.

అయితే.. జింబాబ్వేపై 72 వికెట్ల విజయంతో సెమీస్ ఆశలు నిలిచిన సంతోషంలో ఉండగానే తండ్రి మరణ వార్త రింకూ చెవిన పడింది. దాంతో.. చెపాక్ నుంచి హుటాహుటిన అలీగఢ్ వెళ్లిన రింకూ.. శుక్రవారం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు.




# బిజినెస్ Business

## ఫేక్ ఎస్టీటీ నోటీసులపై ఇన్వెస్టర్లను

# అప్రమత్తం చేసిన సెబీ

### గ్యారంటీ లాభాల పేరుతో 'అకౌంట్ హ్యాండ్లింగ్' సేవలను నమ్మవద్దని అలర్ట్

### ఎస్టీటీని బ్రోకర్లే వసూలు చేస్తారు, తాము నోటీసులు ఇవ్వమని సెబీ స్పష్టీకరణ

### సెబీ రిజిస్టర్డ్ మధ్యవర్తులతోనే లావాదేవీలు జరపాలని సూచన

**ముంబై:** మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ అప్రమత్తం చేసింది. నకిలీ సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ నోటీసులు, గ్యారంటీ లాభాల పేరుతో మోసపూరిత 'అకౌంట్ హ్యాండ్లింగ్' సేవల మోసాలు పెరిగిపోతున్నాయని హెచ్చరించింది. ఈ మేరకు శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. కొంతమంది మోసగాళ్లు సెబీ జాగ్రత్తగా ఉండాలని సెబీ సూచించింది. ఇతర ఇన్వెస్టర్ల ఖాతాలలో తాము భారీ లాభాలు సంపాదించి పెట్టామని నమ్మించి, పెట్టుబడిదారుల డీమ్యాట్ లేదా ట్రేడింగ్ ఖాతాలను తమ చేతుల్లోకి తీసుకుని మోసం చేస్తున్నారని వివరించింది.

సెబీ నుంచి వచ్చే అధికారిక ఈమెయిల్స్ అన్నీ ఏంవఎఙ.స్త్రశీజ.ఱఅ డొమైన్‌తోనే ముగుస్తాయని, ఇన్వెస్టర్లు దీన్ని



పేరు, లోగో, సీల్‌తో నకిలీ లెటర్‌హెడ్‌లు సృష్టించి, ఎస్టీటీ బకాయిలు చెల్లించాలంటూ ఇన్వెస్టర్లకు ఫేక్ నోటీసులు పంపుతున్నట్లు సెబీ గుర్తించింది. అయితే, 2004 ఫైనాన్స్ చట్టం ప్రకారం ఎస్టీటీని ప్రతి లావాదేవీ సమయంలో బ్రోకర్లే ఆటోమేటిక్‌గా వసూలు చేస్తారని, తాము ఎలాంటి డిమాండ్ నోటీసులు జారీ చేయమని సెబీ స్పష్టం చేసింది. సెబీ అధికారులుగా నటిస్తూ ఈ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపింది.

అదేవిధంగా, ఎలాంటి నష్టం లేకుండా గ్యారంటీగా లాభాలు అందిస్తామని చెబుతూ 'పీఎంఎస్ సర్వీస్ ప్రొవైడర్లు' లేదా 'ఫండ్ మేనేజర్లు'గా చెప్పుకునే వారి పట్ల కూడా గమనించాలని సూచించింది. ఏదైనా ఉత్తర్వులకు సంబంధించిన ఆన్‌లైన్ చెల్లింపులు చేయాల్సి వస్తే, సెబీ అధికారిక పేమెంట్ గేట్‌వే ద్వారా మాత్రమే చేయాలని స్పష్టం చేసింది. మధ్యవర్తుల ప్రామాణికతను నిర్ధారించుకునేందుకు ఇటీవల 'సెబీ చెక్' అనే కొత్త విధానాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూపీఐ ఐడీ లేదా బ్యాంకు ఖాతా వివరాలు ఎంటర్ చేసి, సదరు మధ్యవర్తి సెబీ రిజిస్టర్డ్ అవునో కాదో తెలుసుకోవచ్చు. ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ తమ గుర్తింపు పొందిన మధ్యవర్తులతోనే లావాదేవీలు జరపాలని సెబీ స్పష్టం చేసింది.

## స్టాక్ మార్కెట్లలో

# అమ్మకాల సునామీ...

### భారీగా పతనమైన సూచీలు

### శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్‌కు 961 పాయింట్లు, నిఫ్టీకి 317 పాయింట్ల నష్టం

### విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ... అంతర్జాతీయ బలహీన సంకేతాలు

### ఐటీ మినహా రియల్టీ, ఆటో సహా కీలక రంగాలన్నీ డీలా

### కీలకమైన 25,350 మద్దతు స్థాయిని కోల్పోయిన నిఫ్టీ



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు పాల్పడటం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు వెలువడటంతో సూచీలు కుప్పకూలాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో రోజంతా మార్కెట్లలో ఒత్తిడి కొనసాగింది.

ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్‌ఈ సెన్సెక్స్ 961 పాయింట్లు నష్టపోయి 81,287 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 317.90 పాయింట్లు క్షీణించి 25,178 వద్ద ముగిసింది. మిడ్‌క్యాప్ 100, స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా దాదాపు 1.10 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్ మొత్తం మీద 1,515 షేర్లు లాభపడగా, 2,300 షేర్లు నష్టాల్లో ముగియడం అమ్మకాల తీవ్రతను సూచిస్తోంది. రంగాల వారీగా చూస్తే.. ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ట్రేడయ్యాయి. నిఫ్టీ రియల్టీ అత్యధికంగా 2.26 శాతం పతనం కాగా, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా 1.69 శాతం వరకు నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ సైతం 1.08 శాతం క్షీణించింది. అమెరికా-ఇరాన్ అణు చర్చల్లో పురోగతి లేకపోవడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతాయనే ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ కీలకమైన 25,350 మద్దతు స్థాయిని కోల్పోవడం సమీప భవిష్యత్తులో మార్కెట్ ధోరణి మారబోతోందనడానికి సంకేతమని వారు పేర్కొన్నారు. మొత్తం మీద, అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ నిధుల ప్రవాహంపై ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించి 90.98 వద్ద ముగిసింది.

# యువతకు ఫేవరెట్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ...


### సీఎంఆర్ సర్వేలో వెల్లడి

### వినియోగదారుల సంతృప్తిలో అగ్రస్థానం, అత్యధిక నెట్ ప్రమోటర్ స్కోర్

### కెమెరా, బ్యాటరీ లైఫ్‌కే యువత ప్రాధాన్యత అని సర్వేలో స్పష్టం

### ఏడాదిలోపు కొత్త ఫోన్ కొనేందుకు 50 శాతం పైగా యూజర్ల ఆసక్తి

**న్యూఢిల్లీ:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ, భారతీయ యువతలో తన పట్టును మరింత బలోపేతం చేసుకుంటోంది. తాజాగా విడుదలైన 'సీఎంఆర్ కన్స్యూమర్ ఇన్‌సైట్ సర్వే 2026'లో 'యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్'గా రియల్‌మీ నిలిచింది. వినియోగదారుల నుంచి లభిస్తున్న అధిక సంతృప్తి, ప్రత్యేకించి జనరేషన్ జెడ్, మిలీనియల్స్‌లో బలమైన ఆదరణే ఇందుకు కారణమని సర్వే వెల్లడించింది.




దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో నిర్వహించిన ఈ సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుత యువత శక్తివంతమైన పనితీరు, నమ్మకమైన బ్యాటరీ లైఫ్, తమ వ్యక్తిత్వానికి అద్దం పట్టే డిజైన్‌ను కోరుకుంటున్నారని స్పష్టమైంది. కొత్త ఫోన్ కొనుగోలులో కెమెరా క్వాలిటీ (86 శాతం), ఫాస్ట్ ఛార్జింగ్‌తో కూడిన బ్యాటరీ లైఫ్ (79 శాతం) కీలక పాత్ర పోషిస్తున్నాయని తేలింది. సర్వేలో పాల్గొన్న వారిలో 74 శాతం మంది రోజుకు నాలుగు గంటలకు పైగా ఫోన్‌పైనే గడుపుతున్నట్లు తెలిసింది.

వినియోగదారుల సంతృప్తిలో ఇతర బ్రాండ్లతో పోలిస్తే రియల్‌మీ అగ్రస్థానంలో నిలవడంతో పాటు, అత్యధికంగా 81 నెట్ ప్రమోటర్ స్కోర్ (ఎన్పీఎస్) సాధించింది. ఈ ఫలితాలపై రియల్‌మీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఫ్రాన్సిస్ వాంగ్ మాట్లాడుతూ.. "సీఎంఆర్ సర్వేలో మా బ్రాండ్‌కు లభించిన గుర్తింపు, యువత మాపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మా పనితీరు, ఆవిష్కరణలు, కెమెరాపై వారి విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

స్మార్ట్‌ఫోన్లతో పాటు, టీడబ్ల్యూఎస్ (ట్రూ వైర్‌లెస్ స్టీరియో) విభాగంలో కూడా రియల్‌మీ డిజైన్, బ్యాటరీ లైఫ్ విషయంలో మంచి సంతృప్తిని నమోదు చేస్తున్నట్లు సర్వే పేర్కొంది. డిజైన్, కెమెరా వంటి మెరుగైన ఫీచర్ల కోసం వచ్చే ఏడాదిలోపు కొత్త ఫోన్ కొనుగోలు చేసేందుకు 50 శాతానికి పైగా యువ వినియోగదారులు సిద్ధంగా ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది.

## ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం

**శిక్షణ పూర్తి చేసుకున్న 'కృషి సఖీ'లకు ధృవీకరణ పత్రాల పంపిణీ**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :**

ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద ఎంపిక చేసిన ఐకేపీ మహిళలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రసాయనాలతో కూడిన సాగు కంటే, శాశ్వత ప్రాతిపదికన సేంద్రియ పద్ధతులు పాటించడం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ఆర్గానిక్ పంటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాయని చెప్పారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేసేందుకు 15 క్లస్టర్లను ఎంపిక చేశామని, ప్రతి క్లస్టర్ నుండి ఇద్దరు ఐకేపీ మహిళలను 'కృషి సఖి'లుగా ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.

శిక్షణ పొందిన మహిళలు గ్రామాల్లోని రైతులకు సేంద్రియ సాగు విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. అలాగే, జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు వీలుగా ఒక ప్రత్యేక షాపును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 'కృషి సఖి' మహిళలకు కలెక్టర్ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అరణ్య సంస్థ ప్రతినిధులు పద్మ, నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, అధికారులు, సిబ్బంది, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

## చోరికి గురైన 82 సెల్ ఫోన్ల రికవరీ

**9.84 లక్షల విలువ గల ఫోన్లను బాధితులకు అందజేత**

**సెకండ్ హ్యాండ్ మొబైల్స్ లో చోరీ ముఠాలను గుర్తించాలి**

**పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశం**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :**

నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీఈఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 82 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 82 మొబైల్ ఫోన్లు (తొమ్మిది లక్షల ఎనభై నాలుగు వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులతో మాట్లాడుతూ మొబైల్స్ ఎలా పోగొట్టుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు.కావున వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఈ సందర్భంగా మొబైల్ పోగొట్టుకున్న వినియోగ దారులు, ఫోన్ దొరికినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2006 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల నలభై లక్షల, డెబ్బై రెండు వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వినియోగ దారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. సి ఈ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## కాంగ్రెస్ సర్పంచులకే నిధులా?



**గుండాల / అక్షిత న్యూస్:**

గుండాల మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గ్రామాల సర్పంచులకే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయిస్తున్నారని మాజీ జెడ్పీటీసీ మందటి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఇతర గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు ఆమోదించకపోవడంతో పాటు, అదనంగా ఉన్న నిధులను అదే గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపయోగించరాని పరిస్థితి ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన ఇష్టానుసారం రాజకీయంగా నిధులు కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇదివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇటీవల రూ.1 కోటి 35 లక్షలను ఆయా గ్రామాలకు ఈ విధంగా కేటాయించినట్లు తెలిపారు: నీతారాపురం రూ.20 లక్షలు, గుండాల రూ.20 లక్షలు, బండకొప్పల్లి రూ.15 లక్షలు, గంగాపురం రూ.15 లక్షలు, రామారం రూ.15 లక్షలు, పల్లి కొండూరు రూ.15 లక్షలు, కొమ్మాయిపల్లి రూ.10 లక్షలు, మరిపెడ రూ.10 లక్షలు, సౌనగూడెం రూ.10 లక్షలు, బుచ్చిరెడ్డిపల్లి రూ.5 లక్షలు. మొత్తం రూ.1 కోటి 35 లక్షలు నిధులు కేటాయించబడినట్లు తెలిపారు.

అభ్యర్థి పార్టీకి చెందిన సర్పంచులకే స్థానిక ఎమ్మెల్యే నిధులు కేటాయిస్తున్నారని, ఇతర గ్రామాల ప్రజలు అనవసరంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.


# "అటు నేనే... ఇటు నేనే"

**సర్పంచ్ పదవి కవచంగా ఇసుక దందా?**

**ఇసుక క్వారీలో సర్పంచ్ అధికార దుర్వినియోగం?**

**సర్పంచ్ కుటుంబం కోట్లు దండుకుంటుందా?**

**మాజీ ప్రస్తుత సర్పంచ్‌లపై తీవ్రమైన ఆరోపణలు**




**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో:**

సహకార సంఘాల పేరును అడ్డుపెట్టుకొని ఇసుక ర్యాంపుల నిర్వహణలో కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు మణుగూరు మండల పరిధి లోని ఒక గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్, ప్రస్తుత మహిళా సర్పంచ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో నడుస్తున్న ఇసుక క్వారీ వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది.

### "అటు నేనే... ఇటు నేనే" వ్యవహారం?

ప్రస్తుతం సర్పంచ్‌గా ఉన్న మహిళా ప్రజాపతి నిధి , అదే సమయంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ఇసుక క్వారీకి సంబంధించిన సొసైటి అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒకే వ్యక్తి రెండు కీలక పదవుల్లో ఉండటం ద్వారా పారదర్శకత లోపిస్తున్నదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇటు సర్పంచ్ గా అటు ఇసుక క్వారీ సొసైటీ ప్రెసిడెంట్ గా వుండటం, త్రీవ్ర చర్చగా మారింది.ఇసుక రవాణా, టెండర్లు, లీజు ఒప్పందాలు వంటి అంశాలలో స్పష్టత లేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నట్టు సమాచారం.

### మాజీ సర్పంచ్ పై కూడా అనుమానాలు

గతంలో అదే పంచాయతీలో సర్పంచ్‌గా ఉన్న ఆమె భర్త అనేక అక్రమాలకు పాల్పడ్డాడనే విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వస్తోంది. ఇసుక ర్యాంపుల నుంచి భారీగా ఆదాయం వచ్చినప్పటికీ, గ్రామ అభివృద్ధికి ఆ నిధులు వినియోగించలేదని ఆరోపణలు ఉన్నాయి.గ్రామస్థులు చెబుతున్న ప్రకారం, పంచాయతీ ఆదాయ, వ్యయాలపై పూర్తి స్థాయి ఆడిట్ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### నడి గోదావరిలో రోడ్ల నిర్మాణం?

సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ఇసుక ర్యాంపు కోసం నడి గోదావరిలో తాత్కాలిక రోడ్లు నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ నిర్మాణాలకు సంబంధించి గ్రామ సర్పంచ్, సొసైటి అధ్యక్షురాలు అయిన ఆమె అగ్రిమెంట్లు కుదుర్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పర్యావరణ నిబంధనలు, నది పరిరక్షణ చట్టాలు ఉల్లంఘిస్తున్నారా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.

### అధికారుల స్పందన ఏమిటి?

ఈ వ్యవహారంపై సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సహకార సంఘాల పేరుతో వ్యక్తిగత , కుటుంబ లాభాల కోసం అధికార దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### పారదర్శకత అవసరం

ఇసుక ర్యాంపుల నిర్వహణలో పారదర్శక విధానం, ఆదాయ,వ్యయాల వివరాల బహిరంగ ప్రకటన, గ్రామ సభలో చర్చ తప్పనిసరి చేయాలని సర్పంచ్ గా ఇసుక క్వారీ సొసైటి గా ఆమె ఉంటు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

సహకార సంఘాల లక్ష్యం గ్రామ అభివృద్ధే కానీ, వ్యక్తిగత లాభాలు కాదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.అక్రమంగా నడుస్తున్న ఆ సొసైటీని తక్షణమే రద్దు చేయాలని సొసైటీని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు లబ్ధి పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### మహిళల సాధికారతే

# సమాజ అభివృద్ధికి పునాది

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:**

మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి గ్రామ దుకాణం" ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన పల్లె ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులకు మార్కెట్ వేదిక కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. అని ఆయన స్పష్టం చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో స్థానాన్ని సంపాదించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. "మహిళా శక్తి -- రాష్ట్ర శక్తి" అనే నినాదంతో ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య , మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ సభ్యుల ఎంపిక ఇంకెప్పుడో ?

**ఆశావహుల చూపులు!**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నూతనంగా కొలువుదీరిన పురపాలక శాఖలో మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ లో కో ఆప్షన్ సభ్యుల జరిగేనా అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ నెల 11న జరిగిన 48వార్డుల ఎన్నికలు, అనంతరం 31 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు పాలకవర్గం కొలువు దీరి కాంగ్రెస్ పార్టీకి చెందిన చిలుకూరు సుధాబాలకృష్ణ చైర్మన్ గా, గుడిపాటి శిరీష నవీన్ వైస్ చైర్మన్ గా ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యింది. కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మెజారిటీలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లే కో ఆప్షన్ సభ్యులను ఎన్నికోవాల్సి ఉంది. గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడ మునిసిపల్ పాలకవర్గానికి అదనంగా నల్గురు కో ఆప్షన్ సభ్యులను అందులో అనుభవమున్నా మాజీ కౌన్సిలర్ గాని ప్రజాప్రతినిధి, మైనారిటీ ముస్లిం గాని, క్రిస్టియన్ గాని, సిక్కు గాని, సామాజిక సేవలందించే ఒకరిని, మహిళను ఎన్నుకోవాలి, ఎన్నికల తతంగం 27 జనవరి 2019 నుండి 26 జనవరి 2025 వరకు ఉన్న మునిసిపల్ పాలకవర్గంలో జరగలేదు. దానికంటే ముందున్న జూలై 3, 2014 నుండి 2, జూలై 2019 వరకున్న పాలకవర్గంలో నాలుగేళ్ల అనంతరం ఆఖరి సంవత్సరం కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. కౌన్సిల్ పాలకవర్గం కొలువు దీరిన 60 రోజుల్లో కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాలి, ఈ విధానాన్ని గత పాలకులు విస్మరించారు. ఈ విధానం పునరావృత్తం అవుతుందా ఎన్నికలు నిర్వహిస్తారా అనేది అనుమానిస్తున్నారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో నామినెటేడ్ పదవులకు పోటీ బాగా ఉండటంతో నామినేటెడ్ పదవులు ఏవి భర్తీ కాలేదు. మరి మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులకు ఆశావహులు ఎక్కువ ఉండటంతో గతంలో లానే కో ఆప్షన్ పదవులు ఖాళీగానే ఉంటాయా అని రాజకీయ పరిశీలకులు అనుమానిస్తున్నారు.

# ఉచిత కంటి చూపు పరీక్షలు

**కరీంనగర్ పోలీసుల ఆధ్వర్యంలో**

**ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం**




**కరీంనగర్, అక్షిత బ్యూరో :**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం అత్యంత విజయవంతమైంది. పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా శిబిరంలో 448 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. నగరంలోని ప్రముఖ కంటి ఆసుపత్రుల వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని డ్రైవర్లకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ వైద్యులు 85 మందికి,వాసన్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు 96 మందికి, లయన్స్ డాక్టర్ మాడేకర్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది 85 మందికి, శరత్ మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్ వైద్యులు 95 మందికి,

డాక్టర్ రాకేష్ ఐ హాస్పిటల్ వైద్యులు 87 మందికి అవసరమైన కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున 200 కళ్లద్దాలు, కంటి చుక్కల మందులను ఉచితంగా అందజేశారు. అలాగే, రేకుర్తి హాస్పిటల్ వారు సుమారు 50 మందికి ఉచిత సర్జరీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ సురక్షిత చూపు – సురక్షిత డ్రైవింగ్ – సురక్షిత గమ్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గా ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసీపీ లు వెంకటస్వామి, విజయకుమార్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున ప్రెసిడెంట్ లయన్ ఏ.రవీందర్ రెడ్డి, వి. రాధాకృష్ణ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, గౌతమ్ మరియు హెచ్.రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో :**

కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పౌష్టికాహారం బాలింతలకు మేలు

**ఏఎల్ఏంఎస్సి సమావేశంలో పాల్గొన్న 3వ డివిజన్ కార్పొరేటర్ సాధినేని లావణ్య**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :**

కరీంనగర్ నగర పాలక సంస్థ 3 వ డివిజన్ పరిధిలోని వల్లంపహాడ్, సంతోష్ నగర్ లోగల అంగన్వాడీ కేంద్రాల్లో ఏఎల్ఏం.ఎస్.సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ సాధినేని లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎంతో ఉపయోగకరమన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మహిళలు, చిన్నారుల తల్లులతో కార్పొరేటర్ లావణ్య ముచ్చటించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి ఆటల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జె.కనకలక్ష్మి , స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరభ్యాసం చేసిన సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయగూడెం అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరభ్యాసం చేసిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు. అదే విధంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహార నాణ్యతను పరిశీలించి పిల్లలకు పెడుతున్న ఆహారంలో ఎలాంటి లోటుబాట్లు లేకుండా చూసి మంచి ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో
# కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

# కామెడీలో కథాత్మక జోడింపు

## విష్ణు విన్యాసం మూవీ

శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.



కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్థం కామెడీగా, ద్వితీయార్థం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.

## ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో
# ఒక్కటయ్యారు

### కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్





క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.

## విరోష్ జంట పోస్టులకు
# మిలియన్లకొద్దీ వ్యూస్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫొటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.



## 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు
# లైన్ క్లియర్..

### స్టే ఎత్తివేసిన హైకోర్టు

బాలీవుడ్ నుంచి రాబోతున్న 'ది కేరళ స్టోరీ 2-గోస్ బియాండ్' చిత్రానికి కేరళ హైకోర్టులో ఊరట లభించింది. ఈ సినిమా విడుదలపై ఫిబ్రవరి 26న విధించిన 15 రోజుల స్టేను జస్టిస్ ఎస్.ఎ. ధర్మాధికారి మరియు జస్టిస్ పి.వి. బాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. సెన్సార్ బోర్డు నిబంధనల ఉల్లంఘన జరిగిందన్న కారణంతో జస్టిస్ బెచు కురియన్ థామస్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఫిబ్రవరి 26న సినిమాను నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను డివిజన్ బెంచ్ పక్కన పెట్టింది.




అయితే కోర్టు తీర్పును సవాల్ చేస్తూ చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాడు. దీనిపై నేడు విచారణ జరిపిన కోర్టు, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ స్వభావం ఉన్న ఇలాంటి అంశాలను సింగిల్ బెంచ్ విచారించడం సరికాదని అభిప్రాయపడింది. వాక్ స్వాతంత్ర్యం మరియు కళాత్మక స్వేచ్ఛను గౌరవిస్తూ, సినిమా విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అన్ని న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడంతో ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం....

**డ్రైవర్లకు కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ నితిక పంత్....**




**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:**

రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎస్పీ నితిక పంత్ అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌పిఎమ్ హెచ్‌ఆర్‌డీ భవనంలో శుక్రవారం కాగజ్‌నగర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో, కాగజనగర్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతోలారీ, ట్రక్ డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన చూపు లోపాలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతగానో అవసరమని తెలిపారు. ముఖ్యంగా లారీ, ట్రక్ డ్రైవర్లు ప్రయాణాలు చేసే సమయంలో స్పష్టమైన చూపు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెవీ లోడ్ డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవింగ్ బాధ్యతను గుర్తించి, తమతో పాటు రోడ్డు మీద ఉన్న ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి వాహనదారుడిపై ఉ ందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లు, క్లీనర్లు కంటి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారు వైద్యుల సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డా. వెంకటేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్స్ సుధాకర్, రాజు, ఎ.వి.ఎం.ఐ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకన్ గూడెంలో పీవీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కుసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన పీవీ (పవన్)ఫంక్షన్ హాల్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు సాంస్కృతిక కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించేందుకు ఈ పివి ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న సూర్య కళ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఎంపీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్ ఉపసర్పంచ్ భీష్మాచారి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి కొమురెల్లి లింగారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి నాయకులు కంచర్ల వీరారెడ్డి కంచర్ల పవన్ రెడ్డి మైనారిటీ నాయకులు ఎండి జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వశిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ ను ప్రారంభించిన డిఆర్డిఓ సైంటిస్ట్, ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరబ్రహ్మం

**బయో బ్యాగుల తయారీ పరిశ్రమ ప్రారంభం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో సంకా కల్పన సతీష్ వారిచే నూతనంగా ఏర్పాటుచేసిన వశిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ బయో బ్యాగు ల తయారీ పరిశ్రమను గురువారం డిఆర్డి ఓ సైంటిస్ట్ ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ కె వీర బ్రహ్మం ఇండియన్ బ్యాంకు మేనేజర్ కొల్లి శ్రీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సైంటిస్ట్, ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరబ్రహ్మం మాట్లాడుతూ పల్లెగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వశిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ లో బయో బ్యాగ్ తయారీ కేంద్రం బయో బ్యాగ్స్ అనేవి బయోడిగ్రేడబుల్( కరిగిపోయో) ప్లాస్టిక్ బ్యాగులు పర్యావరణ అనుకూల సంచులు ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ఒక అద్భుతమైన ప్రత్యామ్ సాధన అని అన్నారు. ప్లాస్టిక్ సంచులు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందని ఈ బయో బ్యాగ్ లను తయారు చేయడానికి ప్రధానంగా మొక్కజొన్న కండెలు చెరుకు పిప్పి బంగాళదుంప స్టార్చ్ వృక్ష సంబంధ నూనెలు వాడతారని తెలిపారు. బ్యాక్టీరియా లేదా ఇతని జీవితం ద్వారా ఇది ప్రకృతిలో సహజంగా విచ్ఛిన్నమవుతాయి ఇవి నిర్ణీత కాలంలో( సాధారణంగా 90 నుండి 180 రోజులు) పూర్తిగా కలిసిపోయి మొక్కలకు ఎరువుగా మారుతాయి. విచ్ఛినమైనప్పుడు ఎటువంటి విషపూరిత రసాయనాలను విడుదల చేయవన్నారు. ఈ పరిశ్రమను స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రుణాలు మరియు సబ్సిడీలను అందిస్తుందన్నారు. వశిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ కల్పన సతీష్ మాట్లాడుతూ మాచే నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎంటర్ప్రైజెస్ జిల్లాలోనే ప్రథమం అని అన్నారు బయో బాక్స్ అనేవి పర్యావరణకి హాని చేయకుండా ఉంటాయని తెలిపారు ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ రహిత కాలుష్యానికి ఒక అద్భుతమైన ప్రత్యామ్నమని అన్నారు. ఈ బయో బ్యాగులను అందరూ వినియోగించాలని వారు కోరారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**బైరఖాన్ పల్లి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం బైరఖాన్‌పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉ ండాలని, కేశంపేట మండలం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామీణ దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చామని, ధార్మిక సంప్రదాయాలకు గౌరవం కల్పించామని గుర్తుచేశారు. గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయ క్రీడలను పరిరక్షించడం తమ పార్టీ బాధ్యతగా తీసుకుంటుందని పేర్కొన్నారు.

అనంతరం నిర్వహించిన గుండు పందెం పోటీలను ప్రారంభించి, యువతను ప్రోత్సహించారు. గ్రామాల్లో క్రీడా వాతావరణం పెంపొందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, స్థానిక సర్పంచ్ శమంత శివకుమార్, మాజీ సర్పంచులు యాదగిరి రావు, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, నాయకులు ద్రోణాచారి, బాబు, యాదగిరి, సురేష్, జమాల్ ఖాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య లక్ష్యం

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నిడమనూరు, అక్షిత న్యూస్ :**





నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను చేపట్టిందని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.

శుక్రవార నిడుమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామం వద్ద నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయ వీర్ రెడ్డితో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు.

కేజీ నుండి పీజీ వరకు ఒకే ప్రాంగణంలో అన్ని కులాల వారికి సమగ్ర విద్యా సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు.

ఈ పాఠశాలలో చిన్నారులు కిండర్ గార్డెన్ లో చేరి పీజీ డిగ్రీ పూర్తయ్యే వరకు నిరంతరాయంగా విద్యను కొనసాగించేలా రూపకల్పన చేశారన్నారు. ఆధునిక సౌకర్యాలతో, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

విశాలమైన, స్మార్ట్ క్లాస్ రూములు, ఆధునిక సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ ,రీడింగ్ హాల్, విశాలమైన ప్లే గ్రౌండ్ మరియు క్రీడా మైదానాలు బాలురు, బాలికల కోసం వేర్వేరు హాస్టల్ భవనాలు, హైజీనిక్ డైనింగ్ హాల్ ఇందులో ఉంటాయన్నారు. పరిశీలించిన స్థలం విస్తీర్ణం, రవాణా సౌకర్యం, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అనుకూలతలను కలెక్టర్ సమీక్షించారు. పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి, విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యను అందించాలన్నారు. నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని అన్నారు. ఒకే ప్రాంగణంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ ఉ కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ప్లేగ్రౌండ్‌లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూల్ కి కావలసిన భూసేకరణ కోసం ఊట్కూరు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు

ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు,నిడుమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, గ్రామ సర్పంచ్ వసుమతి, తదితరులు ఉన్నారు.

# సైన్స్‌తోనే సమాజ ప్రగతి

**మానవ మనుగడ సైన్సుతోనే**

**చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరచుకోవాలి**

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**విశ్వశాంతి లో ముగిసిన సైన్స్ వారోత్సవాలు**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**




సైన్స్ తోనే సమాజ ప్రగతి ఆధారపడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ( ఫిబ్రవరి 28) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాలు శుక్రవారం నాటితో ముగిశాయి. ముగింపులో భాగంగావిద్యార్థులు రూపొందించిన సుమారు 200 రకాల అంశాలను సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ...ప్రయోగాల ద్వారా, నేర్చుకోవడం వలన విద్యార్థులలో అవగాహన శక్తి, తెలుసుకోవాలనే కోరిక, సైన్స్ పట్ల ఆసక్తి, ప్రాజెక్టు చేయగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ యండి రెహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు మాట్లాడుతూ మానవ మనుగడ సైన్స్ తోనే ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల అవగాహనఅవసరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాష, వార్డ్ కౌన్సిలర్ అపర్ణ తదితరులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, అవినాష్ ఉ పాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ,కలెక్టర్

**వివిధ విభాగాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పరిశీలించారు.

అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్, అండ్ టీ, ఆర్,అండ్,బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు.

24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్లు స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సేవలు, బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ బంకర్లు, ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు తదితర పనులను పరిశీలించారు.

ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ రఘునాధస్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో భద్రత మరింత బలోపేతం

**ఎస్పీ నితిక పంత్..**

**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ**

**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:**





సి సి కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత బలోపేతం అవుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ప్రజా భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో కాగజ్నగర్ పోలీసులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అసోసియేషన్ సౌజన్యంతో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరై కెమెరాలను ప్రారంభించారు.

కాగజ్నగర్ పట్టణంలోని పాత కిమ్స్ హాస్పిటల్ పరిసర ప్రాంతంలో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా, ఆసిఫాబాద్ వైపు ప్రధాన రహదారి, సిర్పూర్ వైపు ప్రధాన రహదారి తదితర కీలక ప్రాంతాలు స్పష్టంగా కనిపించే విధంగా కెమెరాలను అమర్చారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ పర్యవేక్షణకు, ప్రజల భద్రతకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## దేశ రాజధానిలో నిరసన జ్వాలలు

**సత్యాగ్రహ దీక్షలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ**




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా దోషిగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఢిల్లీ లోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో నాలుగు రోజులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొన్నారు.

## మార్చి 1న ఖమ్మంలో బీసీ రిజర్వేషన్ సదస్సును విజయవంతం చేయండి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం లో మార్చి 1 న జరగనున్న బిసి సదస్సు పోస్టర్ ఖమ్మం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ మీద జరుగుతున్నటువంటి కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని బిసి సంఘాలు బిసి మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి అడ్వకేట్స్ నునావత్ రవీందర్ జొన్న బోయిన గోవిందరావు మల్సూర్ సుధాకర్ పమ్మి రవి ఖమ్మం గర్జన వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పరిష్కరించాలి

**ఇంచార్జీ కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రజా వాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జీ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి సమస్యలు, సర్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని వేగిర పర్చాలని కోరారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జెఎల్ బి హరిప్రియ ఆర్ డిఓఎఓ కలెక్టర్ కార్యాలయం తో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు డిప్యూటీ తహశీల్దార్లు యెన్నికల డిప్యూటీ తహశీల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరిగింది అందులో భాగంగా భూ భారతి, ఎస్ ఐఆర్ 2025 , 2 బిహెచ్ కే, ముఖ్యమంత్రి మరియు కలెక్టర్ ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు

# నూతన చైర్ పర్సన్ ముందున్న కీలక సవాళ్లు...

**కోటి ఆశలతో ఎదురుచూస్తున్న ఆర్మూర్ ప్రజలు**

**ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం**

**ఆర్మూర్ మున్సిపాలిటీలో రాజకీయ తుఫాన్...**

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**




ఆర్మూర్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన వేళ, పట్టణం మొత్తం రాజకీయ వేడితో మరిగిపోతోంది. కోటి ఆశలతో ఎదురు చూసిన ప్రజలకు అభివృద్ధి దిశగా అడుగులు పడతాయా? లేక గ్రూప్ రాజకీయాలే మున్సిపాలిటీని అడ్డుకుంటాయా? అన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. 27-01-2025న గత పాలకవర్గం గడువు ముగియడంతో జిల్లా అదనపు కలెక్టర్‌కు మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించారు. ఆ కాలంలో పట్టణంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదన్న అసంతృప్తి ప్రజల్లో స్పష్టంగా వ్యక్తమైంది. ఇప్పుడు కొత్త చైర్‌పర్సన్ పై ఆశలు, అంచనాలు భారీగా పెరిగాయి.

**కొత్త మున్సిపల్ భవనం -- హామీలకే పరిమితమా?**

పురాతన మున్సిపల్ భవనంలోనే కార్యాలయ కార్యకలాపాలు కొనసాగుతుండటంతో సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయిస్తామని ప్రకటించినా, నిధుల విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. నూతన భవన నిర్మాణం చేపట్టకపోతే ప్రజల ఆగ్రహం పెరిగే పరిస్థితి కనిపిస్తోంది.

**కాంగ్రెస్ కౌన్సిలర్ల గైరాజర్**

కాంగ్రెస్ కు చెందిన కొందరు కౌన్సిలర్లు గైరాజర్ కావడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వైస్ చైర్మన్ పదవి ఇస్తామని ఆశ చూపి, చివరికి ఇవ్వకపోవడంతో అసమ్మతి, వ్యతిరేకత బహిరంగంగా బయటపడుతున్నట్టు సమాచారం.

ఆర్మూర్ నియోజకవర్గంలో రెండు వర్గాలు స్పష్టంగా ఉన్నాయనే చర్చ కొనసాగుతుండగా, గ్రూప్ రాజకీయాలు పార్టీని మాత్రమే కాకుండా పట్టణ అభివృద్ధిని కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందన్న అభిప్రాయం బలపడుతోంది.

కొత్త చైర్‌పర్సన్ ముందు అసలు పరీక్ష ఇదే!

అసంతృప్త కౌన్సిలర్లను సమన్వయం చేయగలరా?

రాజకీయ భేధాలు పక్కనబెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టగలరా?

రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారా?

మున్సిపాలిటీలో పారదర్శక పాలన తీసుకురాగలరా?

ఇప్పుడు ఆర్మూర్ ప్రజలు తేల్చిచెప్పే స్థితిలో ఉన్నారు --- రాజకీయాలు కావాలి కాదు అభివృద్ధి కావాలి!

కొత్త పాలకవర్గం ఈ సంకల్పాన్ని నిజం చేస్తుందా? లేక రాజకీయ పోరాటాలే ఆర్మూర్ భవితవ్యాన్ని నిర్ణయిస్తాయా?

అన్నది వేచి చూడాల్సిందే!

## డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

**వరంగల్,సిపి**

**ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**

**వరంగల్, అక్షిత బ్యూరో:**



డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-అలైవ్ రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక రిజినయన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకుపై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆరైవ్-అలైవ్ ప్రారంభించడం జరిగిందని. రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని,ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని. అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు.

ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపిలు సత్యనారయణ,నర్సింహరావు, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతా రెడ్డి,వెంకన్న, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకార్, డాక్టర్లు శ్రీదేవి,డా.దిలిప్,రంజన్ కుమార్ వారి సిబ్బంది పాల్గోన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ

**50 శాతం సబ్సిడీతో రోటవేటర్లు, స్ప్రే పంపులు అందజేత**



**నిర్మల్ జిల్లా, భైంసా, అక్షిత బ్యూరో:-**

భైంసా పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసం ఉన్నా ఎస్ఎస్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్ -- మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకానిజం ( ఎస్ ఎం ఎ ఎం ) పథకం కింద రైతులకు మంజూరైన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను 50 శాతం సబ్సిడీతో అందజేశారు. భైంసా మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన పంచగూడి రాణి, గజ్జి గారి గంగామణి, వాలేగాం గ్రామానికి చెందిన జ్యోతి, వానల్‌పాడ్ గ్రామానికి చెందిన శకుంతల బాయికి రోటవేటర్లు అందజేయగా, కోతల్ గావ్‌కు చెందిన సాయినాథ్ రావుకు పవర్ రీడర్‌ను అందించారు. అదేవిధంగా పలువురు రైతులకు స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు.

పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యల నేపథ్యంలో ఈ పరికరాలు రైతులకు సమయ ఆదా చేయడంతో పాటు ఖర్చు తగ్గింపునకు దోహదపడతాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గ్రామీణ వ్యవసాయ రంగానికి ఈ చర్యలు ఊతమివ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి పథకాలు సక్రమంగా అమలు అయితే చిన్న, మధ్య తరహా రైతుల ఉత్పాదకత పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై శిక్షణ, సాంకేతిక సహాయం అందిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు.

కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి, దేగావ్ సర్పంచ్ సుష్మా రెడ్డి, భైంసా తహసీల్దార్ పర్వీన్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి వీణతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒకే సమయంలో 3,238 మంది విద్యార్థులతో స్టడీ అవర్స్

**బాసర ఆర్జీయూకేటీకి మూడు అంతర్జాతీయ రికార్డుల ఘనత**




**నిర్మల్ జిల్లా, అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 27:**

నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) సరికొత్త రికార్డుతో విద్యా రంగంలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న 'నైట్ స్టడీ అవర్స్' కార్యక్రమం ఏకంగా మూడు రికార్డు పుస్తకాలలో చోటు సంపాదించింది. పీయూసీ--1, పీయూసీ--2 తరగతులకు చెందిన 3,238 మంది విద్యార్థులు ఒకే సమయంలో క్రమశిక్షణతో స్టడీ అవర్స్‌లో పాల్గొనడం ద్వారా ఈ రికార్డు సాధ్యమైంది. ఈ విశిష్ట ఘనతను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు ధృవీకరణ పత్రాలను అందజేశాయి. ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు అకాడమిక్ బ్లాక్--1లోని 46 తరగతి గదుల్లో ఈ స్టడీ అవర్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చదువుతో పాటు సబ్జెక్టులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతూ విశేష ఫలితాలను ఇస్తోంది.

ఈ విజయానికి కృషి చేసిన స్టడీ అవర్స్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గుజ్జరి శంకర్‌ను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ ప్రత్యేకంగా అభినందించారు. శంకర్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరవుతూ అకడమిక్ పరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో ఈ రికార్డు సాధ్యమైందని కొనియాడారు. డీన్ అకాడమిక్స్ శీలం శేఖర్, డీన్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డాక్టర్ విఠల్, డా. జి. నాగరాజు తదితర విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి డాక్టర్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలే ఈ స్థాయి గుర్తింపుకు కారణమని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి. ఈ విజయంతో బాసర ఆర్జీయూకేటీ విద్యా రంగంలో మరో మైలురాయిని నెలకొల్పి, భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక విజయాల దిశగా ముందుకు సాగుతోంది.

## ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి దొంగతనం

**కుబీర్ మండలం పాంగ్ర గ్రామ శివారులో ఘటన**

**పోలీసుల దర్యాప్తు ప్రారంభం**



**నిర్మల్/కుబీర్ అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 27:**

కుబీర్ మండలంలోని పాంగ్ర గ్రామ శివారులో ఓ రైతు చేనులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి దొంగతనం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ చేనులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను రాత్రి వేళల్లో దుండగులు ధ్వంసం చేసి, అందులోని విలువైన రాగి కాయిల్స్ మరియు ఇతర సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఉదయం పొలానికి వెళ్లిన రైతు ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న స్థితిలో కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుబీర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఘటనపై విచారణ కొనసాగుతోందని, దొంగలను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ సంఘటనతో గ్రామ పరిసర ప్రాంతాల రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా అంతరాయం కలగడంతో పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖ రాత్రి పహారా బలోపేతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ కానుక

**యామిని కుటుంబానికి లబ్ధి**

**చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్ సర్పంచ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్ రమాదేవి కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

**జడ్పీహెచ్ఎస్ జప్తి వీరప్ప గూడెం నందు**

**పదవ తరగతి పరీక్షా సామాగ్రి పంపిణీ**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా గ్రామ యువకుడు నారా బత్తుల ఉదయ్ వారి తండ్రి జనార్ధన చారి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.

ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన తిధి భోజనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తిధి భోజనాన్ని నారాబత్తుల ఉదయ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ దాతల సహకారాన్ని వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు సహకరించిన నారాబత్తుల ఉదయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్ మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, చౌగాని బిక్షం ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక గ్రామ యువకులు లక్ష్మయ్య, క్రాంతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్**

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**



పట్టణంలోని అన్ని వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ తెలిపారు. శుక్రవారం ఆమె కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని 7, 8, 23వ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.

అనంతరం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వార్డుల వారీగా పర్యటిస్తూ సమస్యలను



గుర్తిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో అసంపూర్తిగా ఉన్న మురుగునీటి కాలువలను నిర్మిస్తామని, కొత్తగా సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా నిరంతరం మున్సిపల్ సిబ్బందితో పర్యవేక్షిస్తామని, పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధికి చర్యలు చేపడతామని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, కమిషనర్ కాట భాస్కర్, కౌన్సిలర్లు దొంగల రజిత, వేల్పుల శ్రీలత, మాదాసి రవి, బాణాల ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మన భద్రత

**సీఐ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు**

**త్రిపురారం, అక్షత న్యూస్ :**




నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్స్ నందు హాలియా సీఐ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా అరైవ్ - అలైవ్ అవగాహన సదస్సు మరియు డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో పట్టణ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ఎన్ ఎస్ యు ఐ



యూత్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ నాయకులు,మిర్యాలగూడ డి.ఎస్.పి ,నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తో పాటు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్ల కంటి చూపు బాగుంటేనే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవు అలైవు ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆటో డ్రైవర్లు ఇతర డ్రైవర్ల అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY


# చిలకలగూడపై కన్నేసిన రమేష్

**చిలకలగూడ డివిజన్ బరిలో రమేష్ !**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రానున్న జిహెచఎంసి ఎన్నికల్లో చిలకలగూడ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా డి. రమేష్ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల బరిలో నిలవడానికి ఆయన ఇప్పటికే సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయన సన్నిహి తులు చెబుతున్నారు. సంఘ సేవకుడిగా, దేవాలయ కమిటీ ప్రతినిధిగా రమేష్‌కు స్థానికంగా మంచి పేరు ఉంది. చిలకలగూడ ప్రాంతంలో వ్యాపారవేత్తగా కొనసాగుతూ, అనేక నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారు. అవసరమైనప్పుడు “అన్నా అంటే నేనున్నాను” అంటూ ఆపన్నహస్తం అందించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రానున్న ఎన్నికల్లో రమేష్ పోటీ చేస్తే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అనుచరులు అభిప్రాయ పడుతున్నారు. సామాజిక నేపథ్యం, అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఆయనకు బలంగా నిలుస్తాయని చెబుతు న్నారు. చిలకలగూడ డివిజన్ పునర్విభజనలో భాగంగా ఏర్పడిన కొత్త డివిజన్ కావడంతో రాజకీయంగా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ అవకాశం కల్పిస్తే కార్పొరేటర్‌గా పోటీ చేసి విజయం సాధిస్తాననే నమ్మకం వ్యక్తం చేస్తున్నట్లు రమేష్ భీమా తెలిపారు. స్థానికంగా బలమైన పట్టుతో పాటు ప్రజాజీవితంలో ఎళ్ల తరబడి పనిచేసిన అనుభవం తనకు తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయపోల్ మండలం కేంద్ర పరిధిలోని ఇటీవలే కురిసిన అకాల వర్షానికి పంట నష్టన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు చేతి కందిన పంట నష్టపోవడం ఎంతో బాధాకరమని, మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పువ్వు, బీర్నీస్ పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులకు నష్టం జరిగిందని, రైతులు ఆధైర్య పడవద్దని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఏఎంసి చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పట సుధాకర్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, కిష్టారెడ్డి,యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, తిమ్మకపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, సయ్యద్ నగర్ సర్పంచ్ మహమ్మద్ అప్సర్,రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, విజయభాస్కర్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్, యాదవ రెడ్డి, ఉ షానగళ్ళ స్వామి, ఎలుక కృష్ణ, యూసుఫ్ చిన్న మాసంపల్లి లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింగరావు, ఇప్ప మల్లేష్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల శిక్షణ ముగింపు

**ధృవీకరణ పత్రాలు అందజేసిన ఎంపీడీఓ లావణ్య**



**నరసంపేట అక్షిత ప్రతినిధి:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 27 వరకు నిర్వహించిన ఈ శిక్షణలో ప్రజా ప్రతినిధులకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కల్పించారు.

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) యాసం లావణ్య శిక్షణ పూర్తి చేసుకున్న ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. పంచాయతీ పాలనలో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్, వార్డు సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, మహ్మద్ అమీర్, భూక్యా రవి, మోటశీ మౌనిక-కృష్ణంరాజు, యాట శ్రావణి వినీత్, కందీక ఉమ-వెంకన్న, చొప్పరి జ్యోతి-శ్రీకాంత్ తో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మస్జిద్ల పరిశుభ్రతకు భైంసా మున్సిపాలిటీ చర్యలు

**రెండు పెద్ద చెత్త బుట్టలు, 25 కిలోల బ్లీచింగ్ పౌడర్ పంపిణీ**





**నిర్మల్/భైంసా, అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 27:**

భైంసా పట్టణంలో మస్జిద్ల పరిశుభ్రతను మెరుగుపరచేందుకు భైంసా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి మరియు ప్రతినిధి వైస్ చైర్మన్ మీర్జా ఇద్దరిస్ బేగ్ ఆదేశాల మేరకు పట్టణంలోని మస్జిద్ల వద్ద శుభ్రత కార్యక్రమాల కోసం రెండు పెద్ద చెత్త బుట్టలు, 25 కిలోల బ్లీచింగ్ పౌడర్ సంచిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రేయ పాల్గొని మాట్లాడారు. పట్టణంలో స్వచ్ఛతను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మస్జిద్ల పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి మాట్లాడుతూ ప్రజలు కూడా పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ షేక్ నుమాన్ స్థానిక ప్రజాప్రతినిధులు షేక్ సలీం షేక్ నిజాం మస్జిద్ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి: జేఏసీ నాయకుల పిలుపు



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి , ఎలుకతుర్తి మండలాలలో ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రపై మహిళలకు వ్యాసరచన పోటీలు హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాటి మహిళా త్యాగమూర్తుల జీవిత చరిత్రలను నేటితరం అధ్యయనం చేయాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలు చైతన్యవంతమై పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ దేగల సారయ్య, నాయకులు చెప్పియాల ప్రకాష్, గాండ్ల పద్మ, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, ఉప్పుల కుమారస్వామి, పెట్టం కుమారస్వామి, వేముల జగదీష్, ఓగే శేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ పనులను సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అవసరమైతే గృహ నిర్మాణ కార్మికులను ఎక్కువ మంది తీసుకొని పనులు పూర్తి చేయాలన్నారు.మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేయాలని చెప్పారు.ఇళ్ల బ్లాక్ లలో మధ్య గల అంతర్గత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం,పెయింటింగ్ పనులు,స్ట్రీట్ లైట్స్ మొదలైన అన్ని రకముల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి చేసే బాధ్యత అధికారులు, గుత్తేదారులదే అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధార్థ,మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధమ ప్రాధాన్యం

**అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యం**

**సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి**

**అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

సమావేశంలో ఎమ్మెల్యే ప్రస్తావించిన మరికొన్ని ముఖ్యమైన అంశాలు.

**నియోజకవర్గ అభివృద్ధిపై విజన్:**

“పెండింగ్‌లో ఉన్న పనులకు నిధుల కొరత లేకుండా చూస్తాం, కానీ నాణ్యత విషయంలో రాజీ పడకూడదు” అని అధికారులను సూచించారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

ఎండలు ముదిరే లోపే ‘మిషన్ భగీరథ’ మరియు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు నియోజకవర్గంలోని ప్రతి ఆవాస ప్రాంతాన్ని సందర్శించి, నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు ప్రణాళిక(యాక్షన్ ప్లాన్)సిద్ధం చేయాలని ఆదేశించారు.రబీ పంట కోత తరుణంలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా, కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని ఎపిఎంలకు సూచించారు. “రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, గన్నీ బ్యాగుల కొరత అనే మాటే వినిపించకూడదు” అని స్పష్టం చేశారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు పని వేళల్లో వెసులుబాటు కల్పించాలని, పని ప్రదేశాల్లో ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ వంటి సౌకర్యాలు కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ప్రతి అధికారి తమ పరిధిలోని పనులపై వారానికోసారి ప్రగతి నివేదిక (ప్రోగ్రెస్ రిపోర్ట్) సమర్పించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ శాఖల ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిడిఓలు మరియు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రెవిన్యూ సేవలు

**తహసీల్దార్ కార్యాలయం తనిఖీ**

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**తిరుమలగిరి, అక్షిత న్యూస్ :**

రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమి రికార్డులు, పహాణీలు, ఆర్‌ఓఆర్ ఫైళ్లు, మ్యూటేషన్ దరఖాస్తులు, ధరణి భూభారతి నమోదు వివరాలను పరిశీలించారు.తనిఖీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పద్ధతిపై సూచనలు చేస్తూ, డిజిటల్ నమోదులను సకాలంలో అప్డేట్ చేయాలని చెప్పారు.

రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార స్థితిని కలెక్టర్ పరిశీలించారు.

ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయానికి సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఉన్నారు.

## ట్రూప్ బజార్, కోటి ప్రాంతాల్లో అడ్డగోలు పార్కింగ్





**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :**

నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన ట్రూప్ బజార్ మరియు కోటి పరిసరాల్లో అక్రమ పార్కింగ్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల మీద వాహనాలను నిలపడంతో అటు వాహనదారులు, ఇటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా ట్రూప్ బజార్‌లోని ప్రధాన రహదారుల పక్కన గుర్తుతెలియని పాత వాహనాలు నెలల తరబడి తిష్ట వేస్తున్నాయి. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియని ఈ వాహనాల వల్ల రోడ్లు మరింత ఇరుకుగా మారి, ట్రాఫిక్ స్తంభించిపోతోంది. దీనివల్ల స్థానిక వ్యాపారులు తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు కోటిలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మరియు దాని పరిసరాల్లో ఉన్న హాస్టళ్ల ముందు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. హాస్టల్ గేట్లకు అడ్డంగా వాహనాలను పార్క్ చేయడం. బ్యాంకుకు వచ్చే కస్టమర్లు కూడా తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతుండటంతో ట్రాఫిక్ జామ్ నిత్యకృత్యంగా మారింది. రన్నింగ్ కండిషన్‌లో ఉన్న వాహనాలను కూడా గంటల తరబడి హాస్టల్ ఎంట్రెన్స్ వద్దే వదిలేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

ట్రాఫిక్ పోలీసులు మరియు జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి, ఫుట్‌పాత్‌లు మరియు రోడ్లపై ఉన్న అన్-నోన్ వెహికల్స్‌ను క్రేన్ల ద్వారా తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అడ్డగోలుగా పార్కింగ్ చేసే వారిపై భారీ జరిమానాలు విధించి, ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా డా. కే వి కృష్ణారావు ఎన్నిక



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా.కేవి కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు.తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కేవి కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను కృతజ్ఞతల ను తెలిపారు.మున్ముందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073